31వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం మే 26 2026 | పేజీలు 8

# 30 ఏళ్ల సుదీర్ఘ సేవలు అమోఘం

**హోంగార్డు నాముండ్ల సుందరయ్యకు సీపీ గౌస్ ఆలం ఘన వీడ్కోలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 25:** కరీంనగర్, మే 25: పోలీసు శాఖలో హోంగార్డుగా చేరి, మూడు దశాబ్దాలుగా నిస్వార్థంగా సేవలందించిన నాముండ్ల సుందరయ్య (ఎ+.92) పదవీ విరమణ సందర్భంగా సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, సుందరయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, నైట్ డ్యూటీ కోర్టు వాచ్ విధులు నిర్వహించిన -2లో

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి





- బీజేపీపై కేటీఆర్, హరీష్ రావు, జీవన్ రెడ్డిలు ఎందుకు మాట్లాడంలేదు..?
- ధాన్యం, మక్కజొన్నల కొనుగోలుపై కేంద్రం ఎందుకు స్పందించడం లేదు ?
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 25:** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడి పాలిట శాపంగా మారాయన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప పేద ప్రజల సంక్షేమం ఏనాడు -2లో

**ఈటలకు కేంద్ర మంత్రి వర్గంలో**

# చోటు దక్కేనా?

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**



మల్కాజిగిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు కేంద్ర మంత్రి పదవి దక్కుతుందని చర్చ స్థానికంగా జరుగుతోంది. త్వరలోనే కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని ప్రచారం ఉంది. ఇప్పటికే రాష్ట్రం నుండి కిషన్ రెడ్డి, బండి సంజయ్ మంత్రి వర్గంలో ఉన్నారు. అయితే పునర్వ్యవస్థీ కరణలో భాగంగా కేంద్రమంత్రి బండి సంజయ్ స్థానంలో ఈటలకు గాని లేదా డీకే అరుణకు గాని స్థానం లభిస్తుందని పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే ఇటీవల బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ మైనర్ బాలికకు సంబంధించి పోక్సో కేసులో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బండిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. మరోవైపు బండి సంజయ్ రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి కృషి చే శారని పేరు ఉంది. కానీ రాష్ట్ర బిజెపిలో ఈటలతోపాటు ఎంపీలు రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్... బండి సంజయ్ కి వ్యతిరేకంగా ఉన్నట్టుగా ప్రచారం ఉంది. కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఈటెల వర్గం స్థానికంగా క్రియాశీల రాజకీయాలకు దూరం గా ఉంటోంది. బండి ఈటెల వర్గాల మధ్య ప్రత్యక్ష, పరోక్ష పోరు స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో ఈటెల బి ఆర్ ఎస్‌లో ఉన్న సందర్భంలో ఇక్కడే ఎమ్మె ల్యేగా మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేశా రు. నాడు వచ్చిన ఉప ఎన్నికలలో గెలు పొందారు. బండి సంజయ్ కారణంగానే ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి రాలేదనే భావన -2లో

# ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు





- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్
- ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గాగుల్స్, వాటర్ ఫ్లాస్క్ పంపిణీ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 25:** జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సోమవారం స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో జిల్లా ఎస్పీఅశోక్ కుమార్ ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గాగుల్స్, వాటర్ ఫ్లాస్క్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సిబ్బంది ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, జాతీయ రహదారుల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఎండ తీవ్రత కారణంగా కలిగే డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్, అలసట వంటి ఆరోగ్య సమస్యల నుండి సిబ్బందిని రక్షించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లపై వాహన రాకపోకలను క్రమబద్ధీకరించడం మాత్రమే కాకుండా రోడ్డు ప్రమాదాల నివారణలో కూడా వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాంటి సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడటం పోలీస్ శాఖ బాధ్యత అని అన్నారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది తరచూ నీరు తాగుతూ శరీరంలో -2లో

**ప్రభుత్వ ఆదేశాల మేరకే..**

# పంట సాగులో మార్పు



- కొనుగోళ్లపై కేంద్రం, రాష్ట్రం ఒకరిపై ఒకరు ఆరోపణలు
- వరికి ప్రత్యామ్నాయంగా కోతుల బెడదను తట్టుకొని మొక్కజొన్న సాగు
- ప్రజా పాలన అంటే ప్రజలను రోడ్డు ఎక్కివడమా...?

మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

**చురకలు విలేకరి, రాయికల్, మే 25 :** పంట సాగులో మార్పు చేయాలని ప్రభుత్వం ఆదేశాల మేరకే రైతులు వరికి ప్రత్యామ్నాయంగా కోతుల బెడదను తట్టుకొని మొక్కజొన్న పంటను సాగు చేస్తే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంలో రైతులను ఇబ్బంది పెట్టడం ఏంటని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం రాయికల్ పట్టణంలోని ప్రధాన రహదారిపై -2లో

## పోషక పదార్థాలతో అధిక ఆరోగ్య ప్రయోజనాలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 25:** సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుందని గర్భిణీ, బాలింతాల ఆరోగ్యపై ఎప్పుడు దృష్టి పెట్టాలని అంగన్వాడీ సూపర్వైజర్ షమీమ్ సుల్తానా, హేమలత అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెల్లుల్ల, జగ్గాసాగర్ సెక్టర్లలో మహిళా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గసాగర్ (పిహెచ్సి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గర్భిణీ, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు జరిపి వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి,అవసరమైన వైద్య సలహాలు చేసి పలు పోషకాహార సూచనలు మరియు పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం పోషణ అభియాన్ ప్రతిజ్ఞ జరిపించి తల్లి మరియు శిశు ఆరోగ్య పరిరక్షణలో పోషకాహార ప్రాముఖ్యతను వివరించి కేంద్రంలో నూతన వధూవరుల కోసం స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలతో ప్రత్యేకంగా పోషకాహార వంటకాల తయారీ కార్యక్రమం నిర్వహించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవాలో పాల్గొనేవారికి ప్రదర్శించి వివరించారు.ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ టీచర్స్,ఆయాలు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 25:** మండలం లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పరామర్శించారు. ధర్మపురి పట్టణానికి చెందిన రిటైర్డ్ వెటర్నరీ అసిస్టెంట్ ఆకుల దేవయ్య, కుటుంబం ను నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లవెల్లి కృష్ణారెడ్డి తల్లి నల్లవెల్లి వెంకటవ్వ అనారోగ్యం తో మృతి చెందగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి ఆకుల దేవయ్య, వెంకటవ్వ, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఓదార్చారు. ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,చిపిరిశెట్టి రాజేష్,గడ్డం భాస్కర్ రెడ్డి, కొండపల్లి సుధాకర్ తదితరులున్నారు.

## నిరాదరిస్తున్న కొడుకులపై ప్రజావాణిలో ఫిర్యాదు

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 25:** ధర్మపురి మండల కేంద్రానికి చెందిన చా డ కిషన్ (70) అనే వృద్ధుడు పెద్ద కొడుకు వంశీ కృష్ణ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నా, చిన్న కొడుకు రామ కృష్ణ రైస్ మిల్లు లో గుమస్తా గా పని చేస్తున్నా తల్లి దండ్రులను పోషించడం లేదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో ప్రజావాణిలో కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ బి. రాజా గౌడ్ కు, ఆర్డీవో కార్యాలయం లో జరుగుతున్న ప్రజావాణి లో ఏ. వో. కోట వసంత లకు ఫిర్యాదు చేశారు. కాగా ఆ వృద్ధుడు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో విలేకరుల కు తన గోడు వినిపించారు. పోషణ వైద్య ఖర్చులు ఇవ్వాలని పెద్ద కొడుకు ను అడిగేతే పెద్ద కొడుకు, పెద్ద కోడలు మా వృద్ధ తల్లి దండ్రులను నానా వేధింపులకు గురిచేస్తు న్నారని, ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం కింద తమకు ప్రతి నెల రూ.పది వేయిలు ఇప్పించాలని, చిన్న కొడుకు రైస్ మిల్లు లో తక్కువ జీతం తో పని చేస్తున్న కారణం గా అయన స్థోమత మేరకు పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవోలను కోరారు. వృద్దుడి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, కే. సత్యనారాయణ, బాలయ్య తది తరులున్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**మొదటి పేజీ తరువాయి....**
పట్టించుకోవడంలేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి మోడి పెట్రోల్, డీజిల్ ధరల విషయం మాట్లాడలేదన్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు, కేరళ మరియు పచ్చిమబెంగాల్ ఎన్నికల పూర్తి అయిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని మంత్రి ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం దేశ ప్రజలు ఎవ్వరు విలాసవంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిందని దీని అర్థం మన దేశ ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని భావించవచ్చన్నారు. రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతున్న మోడి మాత్రం నిద్ర లేవడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ నరేంద్ర మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, జీవన్ రెడ్డిలు ఎందుకు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని మంత్రి ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు బండి భగీరథ్ అంశంపై ఎందుకు బీఆర్ఎస్ నాయకులు నోరు మోదపడం లేదని, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మీద ఉన్న దృష్టి ధాన్యం కొనుగోలు, మక్కల కొనుగోలుపై లేదని ఆరోపించారు. రైతుల వద్ద నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పంటల వడ్లు కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎఫ్ సీఐ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం సేకరించడం లేదన్నారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మిగిలిన లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు తగ్గించాలని రాష్ట్రంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన మక్కలతో పాటు ఎఫ్ సీ ఐ ద్వార బియ్యం సేకరించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, జగిత్యాల జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకే.. పంట సాగులో మార్పు

**మొదటి పేజీ తరువాయి...** ధాన్యం తూకం ఆలస్యంతో ధర్నా చేస్తు నిరసన తెలుపుతున్న రైతులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కజొన్న ప్రతి ఎకరానికి 40 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తే ప్రభుత్వం 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని అంటే మిగిలిన 15 క్వింటాళ్లు పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. 25 క్వింటాలకు మద్దతు ధర 2400 వందలు వస్తే మిగిలిన 15 క్వింటాళ్లు బయట విక్రయిస్తే 1600 నుండి 1800 వందలు రావడంతో క్వింటాల్ 600 వందల చొప్పున సుమారు ఎకరాకు 9 వేల రూపాయలు రైతు నష్టపోతున్నారన్నారు. వరి పంటతో పాటు ప్రతి పంటకు బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తే నమ్ము తారో నమ్మరో అని వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ వరి పంటతో పాటు ప్రతి పంటకు బోనసు ఇస్తామని చెప్పిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందని తెలిపారు. రాయికల్ మార్కెట్లో తూకం వేసిన మొక్కజొన్న 20 రోజులు గడుస్తున్న తరలింపు లేదని రోహిణి కార్తె ఆరంభం నాటికి వరి,మొక్కజొన్న కొనుగోలు పూర్తి కావాల్సి ఉందని ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజా పాలన అంటే ప్రజలకు అందుబాటులో లేకపోవడమా రైతుల సమస్యలు పట్టించుకోకపోవడమా అని విమర్శించారు. రెవెన్యూ అధికారుల్లో చలనం వచ్చినట్టుంది ఈరోజు ఐదు లారీలు తీసుకువచ్చి తూకం వేస్తామని చెప్తున్నారు ఈనెల 31 లోపు కొనుగోలు పూర్తి అవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా బస్తాలు కావాలంటే కేంద్రం యాప్ పెట్టిందని రైతులకు యాప్ నిర్వహించడం కష్టమన్నారు. రైతులు సమస్యల్లో ఉంటే కొనుగోలు కేంద్రాల చుట్టూ ఎమ్మెల్యేలు,మంత్రులు గాని వెళ్లకుండా పెట్రోల్,డీజిల్ ధర పెరిగింది అంటూ నిరసన తెలుపుతే బిజెపి వాళ్లు వరి మొక్కజొన్న ధాన్యం తూకం వేయడం లేదని వారు కూడా రోడ్డు ఎక్కి నిరసన తెలుపుతారని అన్నారు. దేశంలో పెట్రోల్ ధర అధికంగా ఉన్నవి కేవలం కాంగ్రెస్ పాలిత ప్రాంతాలైన కేరళ ,తెలంగాణలో మాత్రమే ఉందని ధరలు పెరగడానికి పెట్రోల్ మీద 35 శాతం వ్యాట్, డీజిల్ మీద 28 శాతం వ్యాట్ విధించిందని ఇంత వ్యాట్ ఎక్కడ లేదని నార్త్ ఇండియాలో రాష్ట్రాల్లో 18 నుండి 19 శాతం ఉందని వివరించారు. మోడీ రేవంత్ రెడ్డి పక్క పక్కన కూర్చొని బాయ్ బాయ్ అనుకుంటూ నవ్వుతున్నారే తప్ప ధాన్యం కొనుగోలు రాష్ట్రం కేంద్రం పై నేపం నెడితే కేంద్రం రాష్ట్రంపై నేపం నెడుతుందన్నారు. నా యకులు న్యాయవాది తాటిపర్తి రాంచం ద్ర రెడ్డి,గోపి రాజారెడ్డి, కొయ్యేడి మహి పాల్ ,బక్కం మల్లేష్,తురగ శ్రీధర్, మం డ రమేష్, మారం పెల్లి రాణి, దాసరి గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు

**మొదటి పేజీ తరువాయి...** నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని సూచించారు. అవసరమైతే కొద్దిసేపు నీడలో విశ్రాంతి తీసుకోవాలని, ఎండ తీవ్రతను నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. ప్రజల సేవలో ముందుండే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలరని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, సుప్రియ, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 30 ఏళ్ల సుదీర్ఘ సేవలు అమోఘం

**మొదటి పేజీ తరువాయి....**
సుందరయ్య , 16-03-1996 న విధుల్లో చేరి తన 30 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన సుందరయ్య శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో సుం దరయ్యకు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. తన సర్వీసు కాలంలో తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉం టూ, విధుల్లో క్రమశిక్షణ పాటించిన ఆ యనను పలువురు అధికారులు అభినం దించారు.

## ఈటలకు కేంద్ర మంత్రి వర్గంలో

# చోటు దక్కేనా?

**మొదటి పేజీ తరువాయి....** ఈటెల వర్గంలో ఉంది. హుజురాబాద్ లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత, మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన తర్వాత ఈటల ఇక్కడకు రావడం తగ్గింది. కేవలం బండి సంజయ్ కారణంగానే ఈటెల దూరంగా ఉన్నట్టు ప్రచారం ఉంది. కేంద్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఈటెలకు కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కితే.. ఆయన మరోసారి ఇక్కడి క్రియాశీల రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఈటలకు కేంద్రమంత్రి పదవి వస్తుందన్న ప్రచారంతో ఆయన వర్గంలో ఆనందం వ్యక్తం అవుతుంది. కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందా? ఉంటే అందులో ఎవరికి పదవులు దక్కుతాయి? ఈటలకు దక్కుతుందా లేదా? బండి సంజయ్ పరిస్థితి ఏమిటి? తదితర అంశాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది.

## నూతన మహిళా సంఘ భవనాలకు భూమిపూజ

**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 25 :** కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా సోమవారం నూతన గ్రామ మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.మెట్పల్లి మండలం రాజేశ్వర్రావుపేట గ్రామంతో పాటు కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామ పరిధిలోని కిషన్రావుపల్లి గ్రామంలో అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మహిళా సంఘ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు





**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 25 :** కోరుట్ల పట్టణంలోని పి.యం. శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. వేసవి సెలవులను విద్యార్థులకు సృజనాత్మకంగా విజ్ఞానవంతంగా మార్చే లక్ష్యంతో గత 15 రోజులుగా నిర్వహించిన ఈ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, పాఠశాల విద్యాశాఖ జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు నిష్ణాతులైన వలంటీర్ల సహకారంతో సమ్మర్ క్యాంప్ ను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో కోరుట్ల పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు శిబిరంలో ప్రతిరోజూ విద్యార్థులకు అల్పాహారం అందించడంతో పాటు చిత్రలేఖనం, కుట్లు అల్లికలు, యోగ, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్, క్యారమ్స్, నిత్యజీవితంలో సైన్స్ ఉపయోగాలు వంటి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం స్ఫూర్తి సానుకూల ఆలోచనలు పెంపొందించేలా ప్రేరణాత్మక చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను ప్రదర్శించగా, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి.హెచ్. కృష్ణమోహన్ రావు, అందే రాజేంద్ర, యోగ టీచర్ కస్తూరి రాజన్న, ఆర్ట్ టీచర్ పిస్క వేణు, మౌనిక, సి.ఆర్.పీ పి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నంలో సమ్మర్ క్యాంప్ ముగింపు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే( 25):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 15 రోజుల నుండి నడుస్తున్న సమ్మర్ క్యాంప్ సోమవారం తో ముగిసింది. సమ్మర్ క్యాంపుకు ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవీన్ కుమార్ హాజరు అయ్యి మాట్లాడుతూ విద్యార్థులకు సాధారణ క్లాసులు కాకుండా వివిధ సబ్జెక్టులలోనీ ఈజీ మెథడ్స్ ను కంప్యూటర్ బేసిక్స్,చెస్, క్యారం వీటితోపాటు ఫిజికల్ ఎక్సర్సైజులు మరియు యోగ నేర్పించడం జరిగిందన్నారు. ఇలాంటి సమ్మర్ క్యాంపులను విద్యార్థులు ఎక్కువమంది వినియోగించుకోవలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ గత సంవత్సరం కూడా నిర్వహించడం జరిగిందని విద్యార్థులు కూడా ఎక్కువ సంఖ్యలో వినియోగించుకున్నారన్నారు. విద్యార్థులకు స్నాక్స్ కూడా అందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సిఆర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో ఉమెన్స్ వీక్స్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (25):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఉమెన్స్ వీక్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గర్భిణీలకు పీహెచ్సీ లో రక్త పరీక్షలు నిర్వహించి, గర్భిణీలకు పోషకాహారం పోషకాహార లోపం గురించి రక్తహీనత రాకుండా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అనతరం పోషణ ప్రతిజ్ఞ చేసి, స్థానికంగా దొరికే ఆహార పదార్థాలతో వంటల ప్రదర్శన చేశారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ శోభారాణి, పి హెచ్ ఎన్ ఓ హేమలత, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ,గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## రోహిణి కార్తె ఎండలతో జర జాగ్రత్త

**చురకలు విలేఖరి, వెల్గటూర్, మే 25:** బానుడి ప్రతాపంతో ఇప్పటికే ఎండలు మండిపోతూ, వేడి గాలులు,ఉక్కపోతతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతుండగా సోమవారం నుండి రోహిణి కార్తె ప్రారంభం కావడంతో ఎండ తీవ్రత మరింత గరిష్ట స్థాయికి చేరుకోనుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్య వాతావరణశాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. మే25నుండి జూన్ 7 వరకు కొనసాగే ఈ కార్తెలో సూర్యుడు రోహిణి నక్షత్రంలోకి రావడంతో ఎండల తీవ్రత అధికంగా ఉండనుంది. రోహిణి కార్తెలో రోళ్లు పగిలేంత ఎండలు ఉంటాయన్న సామెత తెలిసిందే, దీనితో ఈపక్షం రోజులు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం4గంటల వరకు బయట కు వెళ్లకుండా, నీరు,మజ్జిగ,కొబ్బరి నీళ్లు,నీటి శాతం అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పూర్వం కార్తెల ఆధారంగా వాతావరణ మార్పులను అంచనా వేసేవారు, నేటికీ ఈకార్తెల ప్రభావం ఉందని వాతావరణ శాఖనిపుణులుచెబుతున్నారు.



**వాతావరణ శాఖ తీపికబురు...**

ఒకపక్క ఎండలతో సతమత మౌతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ సోమవారం చల్లటి ఊరటనిచ్చే కబురు అందించింది. నైరుతి రుతుపవ నాలు నేడు కేరళ రాష్ట్రతీరాన్ని తాకనున్నాయని దీని వల్ల త్వరలోనే రాష్టంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. తెలంగాణాలోని పలు జిల్లాల్లో మే 26 నుండి 29 మధ్య వర్షాలు కురిసే వీలుందని తెలిపారు. రుతుపవనాలు ముందు గానే రాష్ట్రాన్నితాకే పరిస్థితి ఉండగా ఖరీఫ్ పంటసాగుకుసిద్దమయ్యే రైతులకు సానుకూలంగా ఉంటుంది. ఎండల తీవ్రత తగ్గే వీలుండడంతో ఉక్కపోత భారి నుండి ప్రజలు ఉపశమనం పొందనున్నారు.

### హైకోర్టు న్యాయవాది

## ఖాజా మొయినుద్దీన్ హత్యకు నిరసన

### -కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధుల బహిష్కరణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 25 :** తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్‌ను హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో శనివారం దుండగులు కారుతో ఢీకొట్టి హత్య చేసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన వ్యక్తం చేస్తూ హత్య ఘటనను తీవ్రంగా ఖండించారు అనంతరం మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ మాట్లాడుతూ, న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు ఆందోళనకరమని అన్నారు. ఖాజా మొయినుద్దీన్ హత్య న్యాయవ్యవస్థపై దాడితో సమానమని పేర్కొన్నారు. న్యాయవాదులకు రోజురోజుకు భద్రత కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో కస్తూరి రమేష్, కొంపల్లి సురేష్, గోసికొండ సురేష్, గాంధారి శ్రీనివాస్, చిలువేరి రాజశేఖర్, ఊరడి నరేందర్, రాములు, రామకృష్ణ, ప్రేమ్ సాగర్, సూర్యనారాయణ ప్రసాద్, వందన, ప్రేమ్ కుమార్, గౌతమ్, వివేక్, వినయ్, గణేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

### డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ

## ముగ్గురు వ్యక్తులకు జైలుశిక్ష

**చురకలు విలేఖరి, వెల్గటూర్ మే 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ తన సిబ్బందితో సోమవారం చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఎండపల్లి మండలం అంబారిపేటకు చెందిన మోతే శేఖర్, గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామానికి చెందిన బత్తిని కృష్ణారెడ్డి, వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె కు చెందిన ముచ్చెర్ల నాగరాజు అనే ముగ్గురు మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినట్లు తెలిపారు. వీరిని ధర్మపురి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, కృష్ణారెడ్డి, నాగరాజులకు అయిదు రోజులు, శేఖర్ కు మూడురోజుల జైలుశిక్ష విధించినట్లు, మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని జగిత్యాల సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.రోడ్డు పైన ప్రయాణించే ప్రతి వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, మద్యం సేవించి వాహనంనడుపరాదని, సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించాలని, అతివేగం నివారించడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

## పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 25 :-** కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అజెండాలో పొందుపరిచిన పలు అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో మురికి కాలువలను శుభ్రం చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని సభ్యులు అధికారులను కోరారు. అలాగే నీటి ఎద్దడి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడారు.

## గుండెపోటుతో శ్రీనివాస్ మృతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (25):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామనికీ చెందిన సోమ శ్రీనివాస్ (49)గుండె పోటు తో సోమవారం మృతిచెందారు. శ్రీనివాస్ హైదరాబాద్ లోని అపార్ట్మెంట్ ప్రాంతంలో ఉదయం వ్యాయామం చేస్తుండగా గుండెపోటు రావడంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సోక సంద్రంలో శ్రీనివాస్ అంత్యక్రియలు గోదుర్ లో జరిగాయి. శ్రీనివాస్ మృతిపట్ల బందువులు, సన్నిహితులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కొండాపూర్‌లో 'దశాబ్ది సంపద వనాలు'

### నిధుల గోల్‌మాల్ 846 చెట్లకుగాను

### 100 మాత్రమే సీపీఐ, ఐక్యవేదిక ఆరోపణ



**మేడిపల్లి, మే 25 :** దశాబ్ది సంపద వనాలు పథకం కింద కొండాపూర్‌లో కాలువ ప్రక్కన రెండు చోట్ల నాటినట్లు రికార్డుల్లో చూపిన 846 మొక్కలకు గాను క్షేత్రస్థాయిలో కేవలం 100 మొక్కలు మాత్రమే ఉన్నాయని, అందులోనూ కొన్ని ఎండిపోయే స్థితిలో ఉన్నాయని సీపీఐ, గ్రామ వికాస ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. నీటి వసతి, సంరక్షణ లేక మిగిలిన మొక్కలు ఎండిపోగా, 2025లో రీప్లేస్‌మెంట్ పేరుతో రూ. లక్ష ఖర్చు చేసినట్లు బిల్లులు చూపించినా ఒక్క మొక్క కూడా నాటలేదని వారు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పాలకమండలి తీర్మానం లేకుండానే ఈ పనులు చేశారని, ఇది నిధుల దుర్వినియోగమేనని ఆరోపించారు. ఈ వ్యవహారంపై తక్షణం స్థల పరిశీలన, సమగ్ర విచారణ జరిపి నిధులు రికవరీ చేయాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఆరోపణలకు సంబంధించిన ఫొటోలు, డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. సీపీఐ కొండాపూర్ శాఖ కార్యదర్శి చెరుకూరి రాజేశం, గ్రామ వికాస ఐక్యవేదిక కార్యదర్శి ఎదలాపురం దుబ్బరాజం, అధ్యక్షులు పిట్టల నారాయణ, మాజీ జిల్లా కార్యదర్శి ఎద్దండి భూమయ్య, మాజీ శాఖ కార్యదర్శి రాంపల్లి రవి, కార్యవర్గ సభ్యులు పారకొండ గంగాధర్, పారకొండ వెంకటేష్, మరిపెల్లి మురళీ తదితరులు ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

## ఫకీర్ కొండాపూర్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (25):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని ఫకీర్ కొండాపూర్ గ్రామంలో యం యుపి యస్ పాఠశాల లో సోమవారం విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, క్రీడా నైపుణ్యాలు మరియు సాంస్కృతిక ప్రతిభను అభివృద్ధి చేయడానికి 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించారు. సర్పంచ్ తోట రమేష్ హాజరై సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు. క్యాంప్‌లో డ్రాయింగ్, డాన్స్, సంగీతం, యోగా, క్రీడలు, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ అవగాహన వంటి పలు కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదనోపాధ్యయులు రేణుక, ఉపాధ్యాయులు నవీన్, ప్రసాద్, సైనిక, రేష్మ, రోజరాణి ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఉపసర్పంచ్ గుంటి పుష్ప, మాజీ ఎస్ ఎంసీ చైర్మన్ సింగని మారుతీ ,వార్డు సభ్యులు యెల్ల శ్రీనివాస్, అమృనాయక్ గ్రామస్థులు తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో కల్వకుంట్ల హిమాన్షు సందడి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 25:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం భీమేశ్వరాలయంలో సోమవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు, కేటీఆర్ తనయుడు హిమాన్షు తన స్నేహితులతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సంప్రదాయ ప్రకారం హిమాన్షు కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం గర్భాలయంలో స్వామివారికి అభిషేకం, విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం అందించగా, దేవస్థాన ఈఓ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. హిమాన్షు రాకతో ఆలయ ప్రాంగణం ఒక్కసారిగా సందడిగా మారింది. ఆయనను చూసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు యువత, అభిమానులు పోటీపడ్డారు.

### బాధితుల సమస్యలకు

# తక్షణ పరిష్కారానికి చర్యలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 25 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మే 25:** మెట్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు మరియు పోషకాహార అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. మండల వైద్యాధికారి డా. అంజిత్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సీడీపీవో మన్నెమ్మ, అంగన్‌వాడీ సూపర్వైజర్ ప్రతిభ, అర్బన్ సిబ్బంది పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా అధికారులు గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, వైద్య సలహాలు అందించారు. అనంతరం 'పోషణ అభియాన్' (న్యూట్రిషన్ మిషన్)పై అవగాహన కల్పిస్తూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. తల్లి, శిశువుల ఆరోగ్యానికి పోషకాహారమే పునాది అని వైద్యాధికారి పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో నూతన వధూవరుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన, అధిక పోషక విలువలు గల సమతుల్య ఆహార వంటకాల తయారీని ప్రదర్శించి వివరించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న స్థానిక మహిళలు ఆరోగ్యకరమైన జీవనశైలిపై పలు విషయాలు తెలుసుకున్నారు.

## చిన్నాపూర్ సర్పంచ్ భర్త 'మత్స్య' కబ్జా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 25:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్లో సర్పంచ్ భర్త గట్టు గంగారం పెత్తనం 50 ఎకరాల ఆయకట్టు రైతులను బీదలుగా మార్చింది. కేవలం ఆయనకు చెందిన ముదిరాజు సామాజిక వర్గం కోసం చేపల పెంపకం ముసుగులో యాదగిరి చెరువును చెరబట్టి, ఆయకట్టు భూములకు మూడేళ్లుగా చుక్క నీరు విడవకుండా దోచుకుంటున్నాడని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. సోమవారం కలెక్టర్ను కలిసినఎస్సి సామాజిక వర్గానికి చెందిన రైతు కలమడుగు లింగయ్య, ప్రస్తుత సర్పంచ్ గట్టు గంగారం దౌర్జన్యంతో తాతల నాటి భూములు బీళ్లుగా మారాయని వాపోయాడు. వర్షాకాలం వచ్చినా పంటలేసే దిక్కు లేదని, కుటుంబాలు పస్తులుంటున్నాయని వాపోయారు . ఈ విషయమై విచారణ జరుపాలని రైతు లింగయ్య కోరారు. చేపల పెంపకం కోసం 50 ఎకరాల ఆయకట్టును బలిచేస్తున్న గట్టు గంగారంపై క్రిమినల్ చర్యలు తీసుకుని, చెరువు తూమును తీసి నీటిని వర్షాకాలం పంటకోసం విడుదల చేయించాలని రైతులు డిమాండ్ చేశారు.


### ప్రజావాణి ఫిర్యాదులను

# త్వరగా పరిష్కరించాలి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 25:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 76 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారుల ను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత జిల్లా స్థాయి అధికా రులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## గౌడ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మే 25:** మండలంలోని రాఘవపట్నం గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా కాసారపు ప్రవీణ్ గౌడ్ ఉపాధ్యక్షుడిగా కాసారపు తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. సంఘం కార్యవర్గ సభ్యులుగా కాసారపు శంకరయ్య గౌడ్, బుర్ర నరేష్ గౌడ్, పొన్నం రాజన్న గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, బుర్ర జనార్ధన్ గౌడ్,బుర్ర దేవేందర్ గౌడ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, సంఘ పెద్దలు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ బుర్ర రాజేందర్ గౌడ్, మెరుగు రవి, గొల్లపల్లి సత్యం గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్ లతో పాటు గౌడ కుల పెద్దలు, యువకులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం విజయవంతం



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 25 :** వేసవి శిక్షణ శిబిరంలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని, వాటిని నిత్యజీవి తంలో ఉపయోగపరచుకోవాలని ముగింపు సమావేశంలో జిల్లా విద్యాధికారి రాము కోరారు. ఈనెల 11వ తేదీ నుండి25 వ తేదీ వరకు 15 రోజులపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ క్యాంప్ లో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడుతూ అబాకస్, కాలిగ్రఫి, డ్రాయింగ్, బాక్సింగ్ మరియు ఇండోర్ గేమ్స్ లో సమర్థులైన శిక్షకులతో శిక్షణ కొనసాగిందని విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొని, ఆసక్తి తో నేర్చుకున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సక్రమంగా సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేలా అందరు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. 15 రోజులపాటు పీఎం శ్రీ పాఠశాలలో ఏర్పాటుచేసిన శిక్షణా శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలి

**-అన్ లోడింగ్‌లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



**చురకలు ప్రతినిధి, సిరిసిల్ల, మే 25 :** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొను గోళ్ల ప్రక్రియ శరవేగంగా పూర్తి చేయాలని, అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ,అన్ లోడింగ్ వేగవంతం చేయడం, గోదాంలలో నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పరిస్థితులు, ధాన్యం నిల్వ సామర్థ్యం వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ చేయాలని, నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్‌మిల్లులకు టార్గెట్ ఇవ్వాలని ఆదేశించారు.వారం రోజు ల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని సూచించారు.రైస్ మిల్లులు, గోదాంలు,అపెరల్ పార్క్‌లో హమాలీల సంఖ్యను పెంచి,అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న కేంద్రాల్లో కొనుగోళ్లు మరింత వేగవంతం చేసి..పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, కేంద్రాల వారీగా ఎన్ని గన్నీబ్యాగులు అవసరం ఉన్నాయో ముందే తెలుసుకుని,సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.తూకం వేసిన ధాన్యం బస్తాలు తరలించేందుకు సరిపడా వాహనాలను సమకూర్చాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ఈ దిశగా వాహనాలు సమకూర్చేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# బక్రీద్ పండగ ప్రార్థనలకై పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం

**-నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల.గణేష్ చక్రవర్తి**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 25 :** బక్రీద్ పండగ రోజు ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలకై నిర్మల్ పట్టణంలోని ఈద్గా వద్ద పూర్తి వసతుల తో ఏర్పాట్లు చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. ఈద్గా ప్రాంతంలో జరుగుతున్నా పనులను పలువురు కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పర్వదినాన ఈద్గా ప్రత్యేక ప్రార్థనలకై మున్సిపల్ శాఖ పరంగా ఏర్పాట్లు చేయడం ఆనవాయితీ గా వస్తుందని,ఈ నేపథ్యంలో మున్సిపల్ శాఖ ఇప్పటికే ఏర్పాట్లు పనులు ప్రారంభించిందన్నారు. ఈద్గా వద్ద ముఖ్యంగా పరిశుభ్రత,నీటి సరఫరా, వీధి దీపాలు,మరియు శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని దాదాపు 16 చోట్ల త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎక్కడా అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పండగవేల ముస్లిం సోదరులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు ఇమ్రానుల్లా, ఇర్ఫాన్, జాకీ, ఫెరోజ్, రఫీ, ముజహిద్ కో -ఆప్షన్ సభ్యులు సయ్యద్ అస్లాం, డిఈ.హరిభువన్,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 25 :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు.మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల కు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఎల్ టి అతిథి గృహం దహనంపై పూర్తిస్థాయి విచారణ : జిల్లా ఎస్పీ**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 25 :** జిల్లాలో అగ్ని ప్రమాదాల సంఖ్య నానాటికి పెరిగిపోతుందని అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ప్రజలకు సూచించారు.జిల్లా లోనీ మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ సమీపం లోని ఎల్ అండ్ టి గెస్ట్ హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తు లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. అనంతరం ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా, వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు.

## ఆటపాటలతో ముగిసిన సమ్మర్ క్లాసులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 25 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ హైస్కూల్లో సమ్మర్ క్యాంప్ గత 15 రోజులుగా డ్రాయింగ్, ఏం రైడింగ్ ,డ్యాన్స్,హ్యాండ్ రైటింగ్, మ్యాస్ బేసిక్ ప్రత్యేక టీచర్లతో క్లాసులు నిర్వహించారు.సోమవారం చివరి రోజు కావడంతో ఫోక్ సాంగ్‌తో విద్యార్థినిలు అదరగొట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కృష్ణహరి సర్పంచ్ గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్,ఏం రైడింగ్,డ్యాన్స్,హ్యాండ్ రైటింగ్, మ్యాస్ చెప్పిన ఉపాధ్యాయులను వారు ఘనంగా సత్కరించారు.

## టిఆర్ఎస్‌పార్టీ జెండా గద్దె నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని వినతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 25 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ.ఈవో కృష్ణా యాదవ్‌ను కలిసి టిఆర్ఎస్ జెండా గద్దె నిర్మాణం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ మజీద్,కదిరే భాస్కర్,అల్లే శంకర్, సయ్యద్ జావిద్,మార్వాడి దేవరాజ్,భూపతి,ఉమేష్.రమేష్.అశోక్, సయ్యద్ రఫీ, సయ్యద్ గౌస్,సాయి చంద్, సిద్దు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి న్యూ బైపాస్‌లోని పెద్దమ్మ టెంపుల్ దగ్గర పందుల బెడద

**-ఊర పందుల బెడద నుంచి పంట పొలాలను కాపాడండి**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట మే 25 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి న్యూ బైపాస్ రోడ్ లోని పెద్దమ్మ గుడి సమీపంలో ఊర పందులబెడద ఎక్కువ అయిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు, న్యూ బైపాస్ రోడ్డులో పెద్దమ్మ గుడి సమీప ప్రాంతంలో రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేసి సాగుచేసిన వ్యవసాయ పంటలను ఊర పందులు ధ్వంసం చేసి రైతులను నష్టం చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఊర పందులు పంటలను ధ్వంసం చేసి నష్టపరుస్తుంటే రైతులు నష్టపోతున్నారని పెంపకం దారులు మాత్రం ఊరు మీద ఊరపందులను పెంచుతూ విక్రయించుకొని లాభాలు పొందుతున్నారని రైతులు వాపోయారు.పెంపకందారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఊర పందులను పెంచుకునే పెంపకం దారులు ఊరికి చివరన షెడ్డులు వేసి పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.ఇప్పటికైనా స్థానిక సర్పంచ్ పాలకవర్గం పంచాయతీ కార్యదర్శి ఊర పందుల పెంపకం దారులకు నోటీసులు ఇచ్చి గ్రామపంచాయతీకి పిలిపించి ఊర పందుల నుండి పంట పొలాలను కాపాడాలని ఇబ్బందులు లేకుండా చేయాలని రైతులు కోరుతున్నారు.

# చిన్నపిల్లలకు మూర్ఛక విలువలు గల ఆహారం అందించాలి

**-బాల్యాన్ని బలోపేతం చేయడం అంగన్వాడీ కేంద్రాల ప్రధాన లక్ష్యం**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి,మే 25 :** ఐదు సంవత్సరాలలోపు చిన్నపిల్లలకు సమతుల్యమైన, పోషక విలువలు గల ఆహారం అందించి బాల్యాన్ని బలోపేతం చేయడం అంగన్వాడీ కేంద్రాల ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలలో తొలి రోజు సోమవారం ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో "సే నో టు జంక్ ఫుడ్"అనే నినాదంతో ప్రత్యేక ఫుడ్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు మరియు ఇతర పోషకాహార పదార్థాలతో తయారు చేసిన పిండి వంటలను ప్రదర్శిస్తూ వాటి పోషక విలువలను వివరించారు. ఈ స్టాల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి వివిధ వంటకాల తయారీ విధానం, వాటి పోషక ప్రయోజనాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉన్నతి – – తెలంగాణ ప్రగతి అనే నినాదంతో నేటి నుండి ఈ నెల 30వ తేదీ వరకు మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.పిల్లలకు నాణ్యమైన, సమతుల్య ఆహారం అందించడం ద్వారా వారి శారీరక,మానసిక వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.బయట మార్కెట్లో లభించే జంక్‌ఫుడ్‌ను చిన్న పిల్లలకు ఇవ్వకుండా,స్థానికంగా అందుబాటులో ఉన్న తాజా కూరగాయలు,ఆకుకూరలు, ధాన్యాలు వంటి పోషకాహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు ఈ దిశగా ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళలు,చిన్నపిల్లల కోసం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలు, టీచర్లు, పిల్లల తల్లిదండ్రుల కోసం వంటల పోటీలు కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి,అంగన్వాడీ సూపర్వైజర్లు,టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలకు ఆరోగ్య పరీక్షలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 25 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ లో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ ఆర్ సుహాసిని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణరెడ్డి, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యమైన ఆరోగ్య తెలంగాణను నిర్మించాలని కోరారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఆసుపత్రిలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రతి చికిత్సకు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళవద్దని నష్టపోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా డాక్టర్లు సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ప్రసూతులకు ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, ప్రభుత్వ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.మహిళలకు వైద్య పరీక్షలు చేయడం ద్వారా వారిలో ఉన్న లోపాలు తెలుస్తాయని,తద్వారా మందు జాగ్రత్త వహించవచ్చని వివరించారు. పరీక్షలన్నీ ఉచితంగా చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ మామిళ్ళ వాడపల్లి, వైద్యాధికారిణి జరీనా,ఆరోగ్య భోధకులు పంజాల ప్రతాప్, కమ్యూనిటీ హెల్త్ అధికారి సదానందం, సత్యం, విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి




**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 25 :** జూన్ 02 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, కలెక్టరేట్ లో నిర్వహించే వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులతో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించే వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్ ను అందంగా అలంకరించాలని చెప్పారు. ప్రధాన వేదికను పూలతో అందంగా ముస్తాబు చేయాలని వివరించారు. వేడుకల ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులను పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్రావతరణ వేడుకలకు ప్రోటోకాల్ ప్రకారం అందరినీ ఆహ్వానించాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖుల కోసం సరిపడినంత సీటింగ్, తాగునీరు, సౌండ్ సిస్టమ్, షామియానా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని చెప్పారు.జూన్ 2 ఉదయం అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరై వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీవనభృతి ఇప్పించండి

**-ప్రజవాణిలో మాజీ మహిళా మావోయిస్టు జ్యోతక్క వినతి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 25 :** జనజీవన స్రవంతిలో కలిసిన తనకు ప్రభుత్వం ప్రకటించిన జీవనభృతి ఇప్పించాలంటూ మాజీ మహిళా మావోయిస్టు జ్యోతి అలియాస్ జ్యోతక్క సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు వినతి పత్రం అందజేశారు. తాను గతంలో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా కొనసాగి, 2023లో అప్పటి ప్రభుత్వం పిలుపుమేరకు జనజీవన స్రవంతిలో కలిసినట్లు తెలిపారు. కానీ తనకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 3గుంటల నివేషణ స్థలం, 5 ఎకరాల వ్యవసాయ భూమి మూడు సంవత్సరాలు గడుస్తున్న అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రస్తుత సమాజంలో తనకు ఉపాధి దొరకక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. గత కలెక్టర్ ఫిర్యాదు చేయగా భూమిని కేటాయించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ ఆ కలెక్టర్ బదిలీ కావడంతో భూ టాయింపు నిలిచిపోయిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన హామీలను తనకు అందించి ఆర్థిక భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ ను అభ్యర్థించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా దివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే కు కూడా వినతి పత్రం అందజేశారు.



## ఒంటరి వృద్ధురాలిని వృద్ధాశ్రమంలో చేర్పించిన తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 25 :** తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ కు చెందిన ఎవరూలేని ఒంటరి వృద్ధురాలు గంగిపల్లి లింగవ్వ సోమవారం నుస్తులాపూర్లో మండల మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాస్ రావును కలిసి తన దీన స్థితిని తెలిపింది. పరిస్థితిని విని వృద్ధురాలి పూర్తి వివరాలు తెలుసుకున్న శ్రీనివాస్ రావు తక్షణమే స్పందించి పోలీస్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో వృద్ధురాలిని వీర బ్రహ్మేంద్ర ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో చేర్పించారు.నిరుపేదలు, వృద్ధుల పట్ల సేవాభావంతో శ్రీనివాస్ రావు చూపుతున్న సామాజిక బాధ్యతలపై స్థానిక ప్రజలతో పాటు పలువురు ఆయనను ప్రశంసించారు. కార్యక్రమంలో ఏసిపి విజయ్ కుమార్, స్థానిక సిఐ బొల్లం రమేష్, ఎస్ఐ పృథ్వీరాజ్, వార్డు సభ్యుడు ఆలువాల ప్రశాంత్,వీబీ ఫౌండేషన్ నిర్వాహకులు సిపల్లి వీరమాధవ్, రొడ్డ అనిల్,మహమ్మద్ నిసార్ తదితరులు వృద్ధురాలిని వృద్ధాశ్రమంలో చేర్పించడంలో తమ సహకారాన్ని అందించారు.

## వడదెబ్బతో దినసరి కూలి మృతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 25 :** వడదెబ్బతో దినసరి కూలి మృతి చెందిన సంఘటన కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ లో జరిగింది. వివరాలకు వెళ్తే రాజాపూర్ గ్రామానికి చెందిన పిడుగు రాజయ్య 60 సంవత్సరాలు అనే దినసరి కూలీ ఆదివారం రోజున అస్వస్థతకు గురయ్యాడు. దీంతో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి రావడం జరిగింది. ఆదివారం రాత్రి అంతా ఇబ్బందులకు గురయ్యాడు . సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు భార్య కొమురక్క తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించాలి అని గుండారం ఉపసర్పంచ్ అంబేరి రాజేందర్ ,మాజీ సర్పంచ్ అడువాల చంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలి

**చురకలు విలేఖరి వీణవంక మే 25 :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలనీ, అలగే పింఛన్లు అర్హత కలిగిన వారికి ఇవ్వాలని మండలంలోని బొంతుపల్లి గ్రామ సర్పంచ్ బావు సంపత్ ,మాజీ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 జూన్ 2నుండి రాష్టం లో రెండు లక్షల మందికి పెన్షన్, నియోజకవర్గంకు రెండు వేల మందికి ఇళ్ళు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం అర్బటం చేస్తుంది కానీ,రాష్టం లో వివిధ రకాల పెన్షన్ కు అర్హత కలిగిన వారు ప్రభుత్వం ప్రకటన చేసిన దానికి మూడు రేట్లు అధికంగా ఉండే అవకాశం ఉందని అన్నారు. గతం లో ఇలాగే అర్భాటాపు ప్రకటనలు చేసి, ఇందిరా ఆత్మీయ భరోసా, రాజీవ్ యువవికాస పథకాలు ఆధిలోనే నిలిచి పోయాయని గుర్తు చేశారు.చివరిగా ఆగస్టు 2022లో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి దాదాపు పది లక్షల మందికి వివిధ రకాల పెన్షన్స్ ఏక కాలంలో మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అప్పటినుండి ఏఒక్కరికి కొత్తగా పెన్షన్ మంజూరు కాలేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడుతలో నియోజకవర్గంకు 3500మంజూరి చేసి,రెండో విడుతలో1500 తగ్గించడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతీ నియోజకవర్గానికి గతంలో వలె 3500 ఇండ్లు మంజూరు చేయాలనీ బావు సంపత్,చదువు జితేందర్ రెడ్డి డిమాడ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## హుజురాబాద్లో ఇందిరమ్మ చీరల పంపిణీ




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 25 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళ వారోత్సవాల సందర్భంగా హుజురాబాద్ మునిసిపాలిటీ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని ఆధ్వర్యంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఇందిరా మహిళా శక్తి లోన్ మేళా, ఉద్యమి రిజిస్ట్రేషన్ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మెప్మా సిబ్బంది మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న నిందితుల పట్టివేత

**-30 కిలోల పత్తి విత్తనాలు స్వాధీనం**
**-నలుగురు కొనుగోలుదారులు, సూత్రధారి పరారీ**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 25 :** మంచిర్యాల జిల్లా తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ని రేచిని బ్రిడ్జి వద్ద ద్విచక్ర వాహనంపై నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సోమవారం తనిఖీలు నిర్వహించగా 30 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ వెల్లడించారు. ఆయన కథనం మేరకు రోల్లపాడు గ్రామం నుండి పత్తి విత్తనాలు తెచ్చి కొనుగోలుదారులకు ఇస్తున్నట్లు తెలిసిందన్నారు. రెబ్బెన మండలం రోల్లపాడు కు చెందిన బోకర్ల మల్లేష్, తాండూర్ మండలం రేచిని గ్రామానికి చెందిన ముక్క శ్రీకాంత్, రేచిని గ్రామానికి చెందిన గాండ్ల మహేష్, పిడుగు లక్ష్మణ్ లు ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా చీరాల కు చెందిన తిరుమల శెట్టి రామకృష్ణ కు చెందిన పొలాలను కవులు చేసే మల్లేష్ అనే వ్యక్తి ద్వారా మోటారు సైకిల్ పై తీసుకొని వస్తుండగా పట్టుకున్నట్లు ఏసిపి వెల్లడించారు .నకిలీ పత్తి విత్తనాలు వాడడం వల్ల భూమి సారం తగ్గుతుందని తెలిపారు. రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని, లైసెన్సు అనుమతి పొందిన ఫర్టిలైజర్ దుకాణాల్లో మందులను కొనుగోలు చేసి రసీదు పొందాలని అన్నారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి నకిలీ విత్తనాల బారిన పడి మోసపోకుండా ఉండాలని పోలీసులు అవగాహన కార్యక్రమాలు కూడా పెడుతున్నట్టు తెలిపారు. ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగాని, అమ్ముతున్నట్లుగాని సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని, తెలిపే వ్యక్తుల సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని ఏసిపి కిరణ్ కుమార్ చెప్పారు. ఈ సమావేశంలో తాండూర్ సీఐ దేవయ్య, ఎస్సై ప్రసాద్, వ్యవసాయ అధికారి కె .సుష్మ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### స్నేహితులతో కలిసి
# వేములవాడ రాజన్న దర్శనం



**-సిరిసిల్లలో కేటీఆర్ కొడుకు హిమాన్షు**
**-సిరిసిల్ల చేనేత కళాకారుడి కార్ఖానా సందర్శన**
**-పట్టణంలోని కేటీఆర్ టీ స్టాల్‌లో సందడి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 25 :** సిరిసిల్లలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కుమారుడు సందడి చేశారు. సోమవారం ముందుగా స్నేహితులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ని దర్శించుకున్న ఆయన సిరిసిల్లలోని చేనేత కళాకారుడు వెల్డి హరిప్రసాద్ కార్ఖానాను సందర్శించారు. మగ్గంపై చీర నేసే విధానాన్ని పరిశీలించి, హరి ప్రసాద్ నేసిన చీరలలో రెండు చీరలను కొనుగోలు చేశారు. అనంతరం తన తండ్రి కేటీఆర్ పేరుతో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ లో కాసేపు సేద తీరి, అందరితో సరదాగా ముచ్చటిస్తూ సందడి చేశారు. తధానంతరం జిల్లాలోని గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ పాఠశాలను సందర్శనకు వెళ్లాడు.

# చురకలు కథనానికి స్పందన...!

**-బుగ్గ అర్చకునికి దేవాదాయ శాఖ నోటీసులు**



**చురకలు ప్రతినిధి,మంచిర్యాల,మే 25 :** ఈనెల 23న 'బుగ్గ దేవస్థానంలో ఎండోమెంట్ అధికారుల మొద్దు నిద్ర.!, గర్భగుడిలో పూజలు కు దుమ్మా, ప్రైవేటు పూజలకే అర్చక సిబ్బంది ప్రాధాన్యత, దర్శనానికి వచ్చిన భక్తులు తీవ్ర ఆగ్రహం, శీర్షికన శుక్రవారం చురకలు సాయంకాల దినపత్రికలో ప్రచురితమైన కథనానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించారు. గర్భగుడిలో పూజలను వదిలి ప్రైవేటు పూజలు చేయడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం బుగ్గ దేవస్థానంలో అర్చకులు శ్రీరాంభట్ల వేణుగోపాల శర్మ కు ఈవో గుర్రాల బాపురెడ్డి దేవాదాయ , ధర్మాదాయ శాఖ నుండి అధికారికంగా నోటీసులు అందజేశారు. మంగళవారం వరకు దేవాదాయ శాఖకు వివరణ సమర్పించాలని, లేనట్లయితే అర్చకులు శ్రీరాంభట్ల వేణుగోపాల శర్మ పై తగు చర్యల కోసం దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కు నివేదిక అందజేస్తామని బుగ్గ దేవస్థానం ఎండోమెంట్ అధికారి గుర్రాల బాపురెడ్డి తెలిపారు.


చురకలు
సాయంకాల దినపత్రిక
బుగ్గ దేవస్థానంలో ఎండోమెంట్ అధికారుల మొద్దు నిద్ర....!
-గర్భగుడిలో పూజలకు దుమ్మా...!
-ప్రైవేట్ పూజలకే అర్చక సిబ్బంది ప్రాధాన్యత
-దర్శనానికి వచ్చిన భక్తులు తీవ్ర ఆగ్రహం
Churakalu Telugu Daily RNI NO, TELTEL/2006/16536,epaper.churakalu.com
24 May 2026 - Page 8

# వేసవి శిక్షణా శిబిరం క్రీడా నైపుణ్యానికి బాసట జీఎంలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 25 :** వేసవి క్రీడా శిక్షణా శిబిరం క్రీడా నైపుణ్యానికి బాసట అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.గత 25రోజులుగా రామ గుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించబడుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి



రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు, ఔత్సాహిక క్రీడాకారులందరికి క్రీడా దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరంలో సెలవులలో బాల బాలికలకు 25 రోజుల పాటు క్రీడా అంశాల మీద శిక్షణ శిబిరం నిర్వహించడం ద్వారా వారిలో మానసిక పరిపక్వతకు ఎదుగుదలకు, జీవితంలో సాదించాలనే తపన పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాల లో ఆసక్తి కనబర్చి ప్రతి ఒక్కరిలో గెలుపొందలనే ఆకాంక్ష ,పోటీతత్వం,తపన క్రమ శిక్షణ అలవర్చుతుందని తెలిపారు.గతంలో వేసవి సెలవులలో వివిధ ఊర్లకు, గ్రామాలకు వెళ్లడం అక్కడ కొత్త కొత్త విషయములు తెలుసుకోవడం సరదాగా గడపడం జరిగేదని కాని నేటి సమాజంలో ఇప్పుడున్న వాతవరణంలో సెల్ ఫోన్, టివిలు చూడటం వలన పిల్లలలో క్రీడాలపై ఆసక్తి తగ్గి మానసికంగా తమా విలువైన జీవితాన్ని ఎంతో కోల్పోతున్నరని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు,కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, క్రీడల సమన్వయకర్త జవ్వాజి అంజి, క్రీడాకారులు శిక్షకులు ముఖేష్ కుమార్,రవి,రాహుల్ తో పాటు ఇతర విభాగాల అధికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 'ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, మే 25 :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రామిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.353 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు.కొన్ని దరఖాస్తుల ను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని,పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాల ని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఆర్డిఓమహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపసర్పంచ్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 25 :** కమాన్‌పూర్ మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సోహెల్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి.తోటి గుండారం ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్ , సిద్ధి పల్లె ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్,రొంపి కుంట ఉపసర్పంచ్ ముత్యం శ్యాంసుందర్ గౌడ్, నాగారం ఉపసర్పంచ్ వడ్నాల శ్రీనివాస్, తోపాటు కాంగ్రెస్ నాయకులు మల్యాల మహేష్ గౌడ్, చత్రపతి యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్, మహమ్మద్ అఫ్రోజ్, సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ తదితరులు రఫీ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రఫీ ధన్యవాదాలు తెలిపారు.

## ఈద్గా నిర్మాణ పనులను నిలిపివేయాలని ఆందోళన

**-నిర్మల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల డిమాండ్**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 25 :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ సమీపంలో నిర్మిస్తున్న ఈద్గా పనులు నిలిపివేయాలని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. పట్టణంలోని సరస్వతి నగర్, బ్రహ్మంగారి ఆలయం ఆనుకుని మతపరమైన ఈద్గా నిర్మాణం జరుగుతుందని, ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రజాప్రతినిధులు వ్యవహరించడం సరికాదని, జిల్లా కలెక్టర్ స్పందించి పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి రాకేష్, మెడిసమ్మ రాజు, నగునూరి బ్రహ్మయ్య, కోటగిరి గోపి, ముప్పిడి.రవి, కౌన్సిలర్ శ్రీరామోజు నరేష్ మరియు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# గంజాయి విక్రయిస్తున్న నిందితుల అరెస్టు

**-1.675 కిలోల గంజాయి స్వాధీనం**
**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 25 :** ముగ్గురు గంజాయి విక్రేతలను అరెస్టు వారి వద్ద నుండి 1.675 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి తెలిపారు. సోమవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చల్గల్ గ్రామంలో గంజాయి అక్రమ రవాణాపై వచ్చిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. జగిత్యాల రూరల్ పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో సుమారు 1.675 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి తెలిపారు. పోలీసులు అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు గంజాయి సరఫరా కోసం వచ్చినట్లు అంగీకరించినట్లు తెలిపారు. డబ్బులు పంపించిన మరో నిందితుడు దేవకోట కుశాల్ను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. విచారణలో ఒడిశాకు చెందిన మరో వ్యక్తి పాత్ర కూడా వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. అతడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని వెల్లడించారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరుపర్చి రిమాండ్కు తరలించారు. తాటిపాముల వంశీ, మెండే అనిల్ (22), దేవకోట కుశాల్ అలియాస్ గున్ని కుశాలను అదుపులోకి తీసుకోగా, అనుపాల రాజారాం పరారీలో ఉన్నట్లు తెలిపారు.

**ఒడిశా నుంచి గంజాయి కొనుగోలు...**

విచారణలో ప్రధాన నిందితుడు తాటిపాముల వంశీ గతంలో ఉపాధి కోసం బహ్రెయిన్లో పనిచేసి తిరిగి స్వగ్రామానికి వచ్చాడని, స్నేహితుల ద్వారా గంజాయి సేవించే అలవాటు ఏర్పడినట్లు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. అధిక లాభాల కోసం గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. గతంలో ఒడిశాలోని కలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులో కూడా అరెస్టు అయి జైలుకు వెళ్లినట్లు వెల్లడించినట్లు తెలిపారు. అనంతరం మళ్లీ ఒడిశాకు వెళ్లి సుమారు 1.6కిలోల గంజాయి కొనుగోలు చేసి తీసుకువచ్చినట్లు విచారణలో తేలిందన్నారు. మెండే అనిల్ గత నాలుగేళ్లుగా గంజాయి సేవిస్తున్నట్లు విచారణలో తెలిపాడని, వంశి ఒడిశాకు గంజాయి కోసం వెళ్తున్నాడని తెలిసి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించినట్లు వెల్లడించాడన్నారు. అతనిపై గతంలో కూడా ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. దేవకోట కుశాల్ కూడా గంజాయి విక్రయాల కోసం డబ్బులు పంపించినట్లు విచారణలో అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. 1.675 కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు ఛేదనలో కృషి చేసిన జగిత్యాల రూరల్ ఎస్సై ఎస్.ఉమాసాగర్తో పాటు పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# నిరాదరిస్తున్న కొడుకులపై ఫిర్యాదు




**చురకలు విలేకరి, జగిత్యాల, మే 25 :** ధర్మపురి మండల కేంద్రానికి చెందిన చా డ కిషన్ (70) అనే వృద్ధుడు పెద్ద కొడుకు వంశీ కృష్ణ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నా, చిన్న కొడుకు రామ కృష్ణ రైస్ మిల్లు లో గుమస్తా గా పని చేస్తున్నా తల్లి దండ్రులను పోషించడం లేదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో ప్రజావాణిలో కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ బి. రాజా గౌడ్ కు, ఆర్డీవో కార్యాలయం లో జరుగుతున్న ప్రజావాణి లో ఏ. వో. కోట వసంత లకు ఫిర్యాదు చేశారు. కాగా ఆ వృద్ధుడు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో విలేకరుల కు తన గోడు వినిపించారు. పోషణ వైద్య ఖర్చులు ఇవ్వాలని పెద్ద కొడుకు ను అడిగేతే పెద్ద కొడుకు, పెద్ద కోడలు మా వృద్ధ తల్లి దండ్రులను నానా వేధింపులకు గురిచేస్తున్నారని, ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం కింద తమకు ప్రతి నెల రూ.పది వేయిలు ఇప్పించాలని, చిన్న కొడుకు రైస్ మిల్లు లో తక్కువ జీతం తో పని చేస్తున్న కారణం గా అయన స్థోమత మేరకు పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవోలను కోరారు. వృద్ధుడి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ప్రతినిధులు వెల్మల ప్రకాష్ రావు, కే. సత్యనారాయణ, బాలయ్య తది తరులున్నారు.

## టిజిబిఎల్‌కు ఎంపిక



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 25 :** తెలంగాణ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ జూనియర్ బాస్కెట్బాల్ లీగ్ అండర్-15 టోర్నమెంటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఒక అరుదైన రికార్డు సాధించింది. ఇటీవల జరిగిన టీజీబీఎల్ ఆటగాళ్ల వేలంలో స్థానిక క్రీడాకారిణి వడ్డెపల్లి సుధాన్వి ప్రతిభ చాటి నిజాం రాయల్స్ జట్టుకు ఎంపికైంది. జగిత్యాల పట్టణానికి చెందిన వడ్డెపల్లి మహేష్ కుమార్-లక్ష్మి కుమారి దంపతుల కుమార్తె సుధాన్వి.. ఈ లీగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎంపికైన తొలి క్రీడాకారిణిగా సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశంలోనే మొదటిసారిగా జూనియర్ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ లీగ్కు రాష్ట్రవ్యాప్తంగా భారీ స్పందన లభించగా, కఠినమైన సెలక్షన్ ట్రయల్స్ మరియు వేలం ప్రక్రియ ద్వారా సుధాన్వి తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. ఈ అద్భుతమైన అవకాశాన్ని దక్కించుకున్న సుధాన్విపై, ఆమె తల్లిదండ్రులపై ఉమ్మడి జిల్లా క్రీడాకారులు, క్రీడా ప్రేమికులు మరియు స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తూ అభినందనలు తెలిపారు. రాబోయే టోర్నమెంట్లో ఆమె మరింతగా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

# మహిళల ఆర్థిక ప్రగతికి మున్సిపల్ ప్రాధాన్యత

**-జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 25 :** మహిళల ఆర్థికప్రగతికి మున్సిపల్ ప్రాధాన్యత ఇస్తుందని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పట్టణ మహిళ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ 99రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని చైర్పర్సన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘాల బలోపేతం, లీడర్ల మార్పిడి, ఇందిరా మహిళా శక్తి ప్రగతి ఆడిట్ నివేదికలపై చర్చించారు. ఐదు సూత్రాలు పాటిస్తున్న ఉత్తమ సంఘాలను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటా తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందిస్తూ స్వచ్ఛ జగిత్యాలగా మార్చాలని కోరారు. చదువు రాని మహిళలకు ఉల్లాస్ ప్రోగ్రామ్ ద్వారా అక్షరాస్యత నేర్పి, పరీక్షలు రాయించడం పట్టణానికే గర్వకారణమని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చే ఇందిరా మహిళా శక్తి పథకాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని చైర్పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్, బొల్లరపు స్వప్న గిరిధర్, అరవ లక్ష్మి, సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, బడుగు పద్మ రాజేందర్, గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, కోరుకంటి రాము, కూతురు శేఖర్, కమలోద్దీన్, రాజియోద్దీన్, అయూబ్ ఖాన్, సాయికిరణ్, డిఎంసి సునీత, టిఎంసి రజిత, సిఓలు, మెప్మా సిబ్బంది, ఆర్ పి లు, పట్టణ సమాఖ్య ప్రతినిధులు మరియు మహిళా సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## కాలిపోయిన ఈత చెట్ల వనాలకు తక్షణ నష్టపరిహారం అందించాలి

**-నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 25 :** జగిత్యాల జిల్లాలో ఇటీవల అగ్ని ప్రమాదాల కారణంగా భారీ సంఖ్యలో ఈత చెట్లు కాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్కు ఎంపీ అర్వింద్ లేఖ రాసినట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల వల్ల ఈత చెట్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గీత కార్మికులు, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. సంవత్సరాల పాటు పెంచుకున్న ఈత చెట్లు కాలిపోవడం వల్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టం జరిగిన ప్రాంతాల్లో అధికారులు వెంటనే సర్వే నిర్వహించి, బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని ఎంపీ అర్వింద్ కోరారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా స్పందించి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఎంపీ అర్వింద్ విజ్ఞప్తి చేశారు.

# మద్దెల బాబు కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సాయం



**చురకలు ప్రతినిధి, పరకాల, మే 25 :** ఇటీవల మరణించిన మద్దెల బాబు దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా నాగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి రూ. 1,00,000 (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరకాల మండల పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో, నాగారం గ్రామ సర్పంచ్ ఎరుకొండ రమాదేవి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్యల నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అందరూ కలిసి ఈ విరాళాన్ని సేకరించి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి మద్దెల బాబు చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "మద్దెల బాబు కుటుంబానికి ఎఱ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది. వారి పిల్లల చదువుల నిమిత్తం భవిష్యత్తు లోనూ తప్పకుండా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరుకొండ ఆనందం, మాజీ ఎంపీటీసీ ఎరుకొండ సంతోషం, వార్డు సభ్యులు జూపాక కార్తీక్, పసుల కావ్య మధుకర్, పల్లెర్ల విద్యాసాగర్, పెరమాండ్ల సరిత శ్రీనివాస్, అరే లక్ష్మి సాంబరెడ్డి, తూముల ప్రవీణ్, గంద్రకోట తిరుపతి, జాలిగపు సంకీర్తన రాజు, అమ్మ బాబు పాల్గొన్నారు. వీరితో పాటు బిఆర్ఎస్ గ్రామ నాయకులు చిట్టిరెడ్డి రత్నాకర్ రెడ్డి, కునాటి శ్రీనాథ్ రెడ్డి, పసుల సుధాకర్, కుండే భద్రయ్య, కొత్త రవీందర్ రెడ్డి, వరికోల్ భద్రయ్య, వంగ రాజు, పసుల సంపత్, అల్లే రాజకుమార్, పాలకుర్తి దిలీప్, పోతారాజు మనోజ్ తదితర పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.